## క్లుప్తంగా

### వైభవంగా కువ్వాడమ్మ జాతర



ప్రత్యేక అలంకరణలో కువ్వాడమ్మ అమ్మవారు

బ్రహ్మసముద్రం: మండలంలోని గొంచిరెడ్డిపల్లిలో కువ్వాడమ్మజాతరను మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి అమ్మవారి ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం పోతురాజుల గావు మహోత్సవం నిర్వహించారు. అనంతరం అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ఊరేగించారు.

### వలంటీర్ తొలగింపు

రాయదుర్గం: డీ హీరేహాళ్ మండలంలోని హొసగుడ్డంకు చెందిన గ్రామ వలంటీర్ కేబీ గాదిలింగ ఐదు రోజుల క్రితం టీడీపీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం లో పాల్గొన్నాడు. ఇంటింటికీ వెళ్లి టీడీపీ తరఫున కరపత్రాలు పంపిణీ చేశారు. ఈనేపథ్యంలో ఈ నెల 3న 'టీడీపీ ప్రచారంలో వలంటీర్' అనే కథనం 'సాక్షి'లో ప్రచురితమైంది. విచారణ చేపట్టిన డీ హీరేహాళ్ ఎంపీడీఓ నివేదికను జిల్లా కలెక్టర్‌కు సమర్పించారు. జిల్లా కలెక్టర్ మంగళవారం వలంటీర్‌ను విధుల నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

### వలంటీర్లు రాజీనామా

కంబదూరు: మండలంలోని గొల్లపల్లి సచివాలయం పరిధిలోని వలంటీర్లు రాజేంద్రప్రసాద్ యాదవ్, ఎరుకుల నవీన్ మంగళవారం రాజీనామా చేశారు.

గుమ్మఘట్ట: మండలంలోని కలుగోడు, రంగచేడు, బేలోడు, నేత్రపల్లి, భూపసముద్రం, 75 వీరాపురం గ్రామాల పరిధిలోని వలంటీర్లు స్వచ్ఛందంగా మంగళవారం రాజీనామా చేశారు.

### వైభవంగా వేంకటరమణ స్వామి కళ్యాణోత్సవం



శ్రీవారి కల్యాణోత్సవం నిర్వహిస్తున్న వేదపండితులు

బొమ్మనహాళ్: స్థానికంగా వెలసిన వేంకటరమణ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీదేవి, భూదేవి వేంటేశ్వరస్వామి కల్యాణోత్సవం మంగళవారం వైభవంగా జరిగింది. శ్రీనివాసుడిని ప్రత్యేకంగా అలంకరించి, పూజలు నిర్వహించారు. ప్రత్యేక పుష్పాలంకరణ, కుంకుమార్చన, అభిషేకం, పంచామృతాభిషేకం, సూర్యప్రభ వాహనంపై ఊరేగించారు. సాయంత్రం ఏడు గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత వేంకటరమణస్వామిని గరుడ వాహనంపై కొలువుదీర్చి పూజలు చేశారు. అనంతరం స్వామివారిని వేదమంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు చేశారు. పల్లకీలో గ్రామ వీధుల్లో ఊరేగించారు.



గరుడ వాహనంపై ఊరేగుతున్న శ్రీవారు

# ఫ్యాన్ జోరు.. ప్రచార హోరు

ప్రతి పల్లె, పట్టణంలో 'ఫ్యాన్' గాలి జోరుగా వీస్తోంది. సంక్షేమ పాలనను తిరిగి తెచ్చుకుందామని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు ప్రచార హోరు సాగిస్తున్నారు. ప్రతి గడపకూ పార్టీలకతీతంగా పారదర్శకంగా సంక్షేమ ఫలాలు అందించిన జగనన్నను సీఎం చేసుకుందామని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. ప్రతి చోటా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని స్వాగతించేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రజలు చెప్తున్నారు. ఈనెల 13న ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డిని, ఎంపీ అభ్యర్థి శంకరనారాయణను భారీ మెజార్టీతో గెలిపించాలని, నయవంచక టీడీపీని ఇంటికి శాశ్వతంగా సాగనంపాలని నేతలు ఓటర్లను కోరుతున్నారు.



మెట్టు గోవిందరెడ్డిని గజమాలతో సన్మానిస్తున్న దృశ్యం



రోడ్‌షోలో పాల్గొన్న భారీ జనం

కణేకల్లు: కణేకల్లులోని దిగువవీధి, బిస్మిల్లా ఫంక్షన్ హాలు, పాత పోలీసుస్టేషన్ కాలనీల్లో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి కుమారుడు మెట్టు కుశాల్‌రెడ్డి మంగళవారం ప్రచారం చేశాడు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, కణేకల్లు పట్టణ వైఎస్సార్‌సీపీ కన్వీనర్ టీ.కేశవరెడ్డి, ఎంపీటీసీ వన్నూరుషా, వైస్ సర్పంచు నబీషా, మండల జేసీఎస్ కన్వీనర్ హనుమంతరావు, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు వై.చంద్రమోహన్ రెడ్డి, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు ఆది సద్గురు చంద్రశేఖర్‌రెడ్డి, వై.ప్రదీప్‌రెడ్డి, చిన్నసర్మాస్, అల్లాబకాష్, హరి, మధు, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

**గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం**

కణేకల్లు మండలంలోని మీన్లహళ్లిలో వైఎస్సార్‌సీపీ నాయకులు మంగళవారం ఇంటింటా ఎన్నికల ప్రచారం చేశారు. మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్ రెడ్డి, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ ఆలేరి లక్ష్మీకాంతరెడ్డి, వైస్ సర్పంచు రాజా, నాయకులు రమేష్, బసవరాజు, సురేష్, అజాద్, వంద్రప్ప, ఉమాపతి, తిప్పేస్వామి, మల్లికార్జున ప్రతి ఇంటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా మెట్టు గోవిందరెడ్డిని, ఎంపీగా శంకరనారాయణను గెలిపించాలని కోరారు. ఇది ఇలా ఉండగా కణేకల్లు క్రాస్‌లో జెడ్పీ సభ్యురాలు డి.పద్మావతి ఇంటింటా ప్రచారం చేశారు.

**ఊపందుకున్న ఎన్నికల ప్రచారం**

రాయదుర్గం రూరల్: మండలంలో వైఎస్సార్‌సీపీ నాయకుల ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, జెడ్పీటీసీ మల్లికార్జున, ఎంపీపీ విద్యావతి, ఆమె భర్త శివారెడ్డి, బోర్ వెల్ నాగిరెడ్డి , మండల కో ఆప్షన్ సభ్యులు దిలావర్ బాషా ఆధ్వర్యంలో మంగళవారం ప్రచారం చేశారు. కార్యక్రమంలో బోర్ వెల్ ఆనందరెడ్డి, నారాయణ నాయక్, ధర్మానాయక్, జనార్దన, చిక్కన్న, బ్రహ్మానందరెడ్డి, సీతారామిరెడ్డి, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

బొమ్మనహాళ్: మండలంలోని ఉద్దేహాళ్, దర్గాహొన్నూరు, శ్రీధరఘట్ట, గోవిందవాడ, దేవగిరి గ్రామాల్లో జోరుగా ప్రచారం చేశారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి, ఎంపీ అభ్యర్థి మాలగుండ్ల శంకరనారాయణను గెలిపించాలని కోరారు. మండల కన్వీనర్ రామాంజనేయులు, మాజీ మండల కన్వీనర్ ఈశ్వరరెడ్డి, సీనియర్ నేతలు చంద్రశేఖర్‌రెడ్డి, లోకేష్, ఎంసీహెచ్ రాజ్‌కుమార్, యోగేశ్వరరెడ్డి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాయదుర్గంటౌన్: పట్టణంలోని 15వ వార్డులో కౌన్సిలర్ శ్రీలక్ష్మి, పార్టీ శ్రేణులతో కలిసి వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి మంగళ వారం ప్రచారం చేశారు. విశ్వసనీయ, నిబద్ధతతో మంచి పాలన అందించిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని తిరిగి ఎన్నుకోవాలన్నారు.

గుమ్మఘట్ట: మండలంలోని 75 వీరాపురంలో మెట్టు గోవిందరెడ్డి సతీమణి యశోదమ్మ ఆధ్వర్యంలో మంగళవారం ప్రచారం చేశారు. ఆమె మాట్లాడుతూ భవిష్యత్తులో పథకాలు కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మళ్లీ వైఎస్సార్‌సీపీని ఆదరించాలని కోరారు.

### అడుగడుగునా ప్రజల బ్రహ్మరథం

కణేకల్లు: ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ ప్రజల్లో ఫ్యాన్ గాలి జోరుగా వీస్తోంది. ప్రతి చోటా ప్రజలు వైఎస్సార్‌సీపీ ప్రచారసభలు, రోడ్‌షోలకు బ్రహ్మరథం పడుతున్నారు. మండలంలోని యర్రగుంటలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి నిర్వహించిన రోడ్‌షో భారీ సక్సెస్ అయ్యింది. అడుగడుగునా ప్రజలు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు మెట్టుకు నీరాజనం పలికారు. గజమాలలు, శాలువా కప్పి సన్మానం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచు పాటిల్ చెన్నకేశవరెడ్డి, పాటిల్ వెంకటరెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ వైస్ చైర్మన్ యంద్రకాయల వన్నూరప్ప, కెంగుట రామిరెడ్డి, బండి బసవరాజు, అశోక్, కె.ఈరన్న, సంజీవరెడ్డి పాల్గొన్నారు.

**నేడు ఎన్నికల ప్రచారం**

బొమ్మనహాళ్: మండలంలోని వివిధ గ్రామాల్లో మెట్టు గోవిందరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఎన్నికల ప్రచారం చేస్తున్నట్లు మండల కన్వీనర్ రామాంజనేయులు తెలిపారు. ఉదయం 7 గంటలకు గోనేహాళ్, 9 గంటలకు శ్రీధరఘట్ట, 11 గంటలకు ఉద్దేహాళ్, సాయంత్రం 4 గంటలకు గోవిందవాడ, 5 గంటలకు దర్గాహొన్నూరులో రోడ్ షో ఉంటుందన్నారు.



ఆవులదట్లలో ఉపాధి కూలీలను ఓటు అభ్యర్థిస్తున్న నాయకులు



ఎన్నికల ప్రచారంలో వైస్ చైర్మన్ వలిబాషా



కణేకల్లులో ప్రచారం చేస్తున్న మెట్టు కుశాల్‌రెడ్డి



75 వీరాపురంలో ప్రచారం చేస్తున్న మెట్టు యశోదమ్మ



15వ వార్డులో ప్రచారం చేస్తున్న గౌని ఉపేంద్రరెడ్డి



మీన్లహళ్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం



ఉద్దేహాళ్‌లో ఎన్నికల ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



4వ వార్డులో ఎన్నికల ప్రచారం చేస్తున్న కౌన్సిలర్ శ్రీనివాసరెడ్డి

# మళ్లీ వైఎస్సార్‌సీపీదే అధికారం



శెట్టూరులో ఉపాధిహామీ కూలీలను ఓట్లు అభ్యర్థిస్తున్న నాయకులు

- గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ ఎల్‌ఎం ఉమాదేవి



హులికల్లులో ప్రచారం చేస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ ఎల్‌ఎం ఉమాదేవి, నాయకులు

కళ్యాణదుర్గం: చంద్రబాబు కూటమి ఎన్ని కుట్రలు పన్నినా త్వరలో జరిగే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ప్రభంజనం సృష్టిస్తుందనిజిల్లాగ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ ఎల్‌ఎం ఉమాదేవి అన్నారు. మంగళవారం గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఎల్‌ఎం మోహన్‌రెడ్డి, ఎల్‌ఐసీ మురళితో కలిసి హులికల్లులో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య తరఫున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ చేపట్టిన సంక్షేమ పథకాల అమలు, లబ్ధిపై గడప గడపకూ వెళ్లి వివరించారు. వైఎస్సార్‌సీపీ, టీడీపీల మధ్య తేడా గమనించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ హనుమంతరెడ్డి, మల్లికార్జున, మోహన్, తిమ్మరాజు, బడప్ప, చిత్తయ్య, నాగేంద్ర, తిమ్మారెడ్డి, గోవిందు పాల్గొన్నారు.

శెట్టూరు: మండలంలోని ములకలేడు, కనుకూరు గ్రామాల్లో వైఎస్సార్‌సీపీనాయకులు మంగళవారం ప్రచారం చేశారు. కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ సోమనాథ రెడ్డి,మాజీ సర్పంచ్ బొమ్మజ్జి రమేష్, నాయకులు రామకృష్ణ, హరినాథ రెడ్డి, తిప్పేస్వామి, ఎమ్మెస్ రాయుడు, వీరభద్రప్ప, చెవుల కిష్టప్ప, నాగేంద్ర, గోపి, బాలు, నాగేంద్ర రెడ్డి, సర్పంచ్ నాగరాజు, సంధ్యారాణి, శీన, మూర్తి, వన్నూరుస్వామి పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం రూరల్: మున్సిపాలిటీ పరిధిలోని 12, 23 వార్డులో ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని కౌన్సిలర్ అర్చన, నాయకులు తిరుమల వెంకటేశులు మంగళవారం ప్రచారం చేశారు.

**ఫ్యాన్ గుర్తుకే ఓటేయండి**

బ్రహ్మసముద్రం: మండలంలోని ఎస్. కోనాపురం గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులు మంగళవారం ఇంటింటా ప్రచారం చేశారు. నాయకులు గంగాధరప్ప, మహదేవప్ప, గోపాల్ రెడ్డి, ఎర్రిస్వామి, వెంకి తదితరులు పాల్గొన్నారు.



12వ వార్డులో ఎన్నికల ప్రచారం చేస్తున్న నాయకులు



కోనాపురంలో ప్రచారం చేస్తున్న నాయకులు

## ఫ్యాన్ ప్రభంజనంలో టీడీపీ గల్లంతే

గుమ్మఘట్ట: త్వరలో జరిగే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ప్రభంజనం సృష్టిస్తుందని, ఫ్యాన్ గాలిలో టీడీపీ గల్లంతు కావడం ఖాయమని ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి అన్నారు. టీడీపీ నాయకులు అధికారంలో కోసం పాకులాడుతున్నారుగానీ ప్రజా సేవ చేయాలనే ఆలోచన లేదన్నారు. మండలంలోని కె.పి.దొడ్డి, అడిగుప్ప, భూతయ్యనగర్, కరిసూరయ్యదొడ్డి, చెరువదొడ్డి, గొల్లపల్లి, గలగల, ఆర్.కొత్తపల్లి, పైదొడ్డి, ఎన్కే దొడ్డి గ్రామాల్లో ప్రచారం చేశారు. అనంతరం మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ అధికారం చేపట్టగానే బీటీ ప్రాజెక్టుకు సాగునీరు తీసుకొచ్చి చెరువులు నింపుతామన్నారు. ఈ ఎన్నికలు పేదలకు,పెత్తందారులకు మధ్య జరుగుతున్నాయన్నారు. పేదల పక్షాన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉంటే.. పెత్తందారుల వైపు చంద్రబాబు ఉన్నారన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో జన్మభూమి కమిటీల ముసుగులో పేదల రక్తాన్ని జలగల్లా పీల్చారన్నారు. టీడీపీ నాయకులు అడుగడుగునా అభివృద్ధికి అడ్డంకులు సృష్టిస్తున్నారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు గౌని లక్ష్మీకాంతారెడ్డి, భవాని, రామకృష్ణారెడ్డి, జయమ్మ, రమేష్, రాజేష్, అనిల్, హేమక్క, కొత్తపల్లి సత్యనారాయణరెడ్డి, ఆర్బీ కాంతారెడ్డి, గోనబావి ప్రతాప్ రెడ్డి, వన్నప్ప, బీటీపీ గోవిందు, చెరువుదొడ్డి రామాంజినేయులు, రామన్న, రాజశేఖర్‌రెడ్డి, విజయేంద్ర, గురువయ్య తదితరులు పాల్గొన్నారు.



చెరువుదొడ్డిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి

## బెణకల్లులో కాలవకు బిగ్‌షాక్



పార్టీలోకి ఆహ్వానిస్తున్న మెట్టు



పార్టీలో చేరిన వారితో మెట్టు విశ్వనాథ్‌రెడ్డి

రాయదుర్గం: కణేకల్లు మండలంలోని బెణకల్లులో టీడీపీ అభ్యర్థి కాలవ శ్రీనివాసులుకు బిగ్‌షాక్ తగిలింది. టీడీపీకి చెందిన ముఖ్య నాయకులు వన్నప్ప, ఈశ్వర, వన్నూర్‌స్వామి, శివరాజ్, రాజశేఖర్, టీ వన్నూర్‌స్వామి, లాలేప్ప, వన్నారెడ్డి, మోహన్, ఆంజనేయులు, హనుమంత, బీ రాజశేఖర్‌కు చెందిన 20 కుటుంబాలు, వంద మంది అనుచరులతో కలిసి వైఎస్సార్‌సీపీ నాయకులు నాగేశ్వర రెడ్డి, భీమరెడ్డి, చెన్నయ్య, లక్ష్మీనారాయణ, హనుమంత, శివశరణ, కాలప్ప ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి సమక్షంలో మంగళవారం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అనంతరం మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి స్వచ్ఛందంగా చేరుతున్నట్లు తెలిపారు. జూన్ రెండో వారంలో రెండో సారి ముఖ్యమంత్రిగా జగన్ ప్రమాణ స్వీకారం చేస్తారన్నారు. రాయదుర్గం ఎమ్మెల్యేగా తాను భారీ విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు.

**టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక**

రాయదుర్గం(డి హీరేహాళ్): డీ హీరేహాళ్ మండలంలోని ఓబుళాపురంలో 30 టీడీపీ కుటుంబాలు సర్పంచు వాల్మీకి మల్లికార్జున ఆధ్వర్యంలో యువనేత మెట్టు విశ్వనాథ్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో మంగళవారం చేరాయి. టీడీపీకి చెందిన గవిగౌడ ఈశ్వర్, టింకేష్, అంబన్న, వీరేష్, మంజే, ఈరన్న, వన్నూర్‌స్వామి, పవన్, శ్రీధర్, చౌడప్ప వారి అనుచరులకు చెందిన మరో 30 కుటుంబాల వారిని మెట్టు విశ్వనాథరెడ్డి ఆహ్వానించారు. అనంతరం విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ ఈనెల 13న జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి, ఎంపీ అభ్యర్థి శంకరనారాయణను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఎం.వన్నూర్‌స్వామి, మార్కెట్‌యార్డ్ చైర్మన్ భోజరాజ్‌నాయక్, మైనార్టీ నాయకులు రహంతుల్లా, విజయగౌడ, తిప్పేస్వామి, సత్యప్ప, తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

# అతివలే నిర్ణేతలు

- పురుషులతో పోల్చితే 2,722 మహిళా ఓటర్లు అధికం

రాయదుర్గంటౌన్: మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో మహిళా ఓటర్లు కీలకం కానున్నారు. నియోజకవర్గబరిలో నిలిచిన అభ్యర్థుల భవితవ్యం మహిళలే నిర్ణయించనున్నారు. తాజాగా విడుదలైన ఓటర్ల తుది జాబితాలో నియోజకవర్గంలో పురుషుల కంటే మహిళా ఓటర్ల సంఖ్య అధికంగా ఉంది. ప్రస్తుత జాబితా ప్రకారం నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 2,64,352 మంది ఉండగా, ఇందులో 1,30,794 మంది పురుష ఓటర్లు, 1,33,516 మంది మహిళా ఓటరు ఉన్నారు. పురుషుల సంఖ్య కంటే మహిళా ఓటర్ల సంఖ్య 2,722 మంది అధికంగా ఉన్నారు. జనవరిలో విడుదల చేసిన జాబితాతో పోల్చుకుంటే ఈ అనుబంధ తుది జాబితాలో జిల్లాలో అత్యధికంగా దాదాపు 3,493 మంది ఓటర్లు పెరిగారు. ఎన్నికల్లో మహిళలు ఎటువైపు మొగ్గ చూపుతారో వారి గెలుపు ఖాయమని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. మహిళల ఓట్లు కీలకం కానున్న నేపథ్యంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన ఐదేళ్ల పాలనలో ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేయడమే కాక మహిళాభివృద్ధికి పెద్దపీట వేశారు.



**నియోజకవర్గంలో మండలాల వారీగా ఓటర్ల వివరాలు**

| మండలం | పురుషులు | మహిళలు | థర్డ్ జెండర్ | మొత్తం |
|---|---|---|---|---|
| డి.హీరేహాళ్ | 18,386 | 18,463 | 4 | 36,853 |
| బొమ్మనహాళ్ | 23,209 | 23,458 | 13 | 46,680 |
| కణేకల్లు | 26,130 | 26,887 | 6 | 53,023 |
| రాయదుర్గం రూరల్ | 17,160 | 17,385 | 3 | 34,548 |
| రాయదుర్గం అర్బన్ | 25,808 | 27,615 | 16 | 53,439 |
| గుమ్మఘట్ట | 20,101 | 19,708 | 0 | 39,809 |
| మొత్తం | 1,30,794 | 1,33,516 | 42 | 2,64,352 |

## టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి భారీగా చేరికలు



పార్టీలోకి చేరిన వారితో ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య



మామడూరు సోమరాజును పార్టీలోకి ఆహ్వానిస్తున్న దృశ్యం



కొండాపురంలో టీడీపీని వీడి పార్టీలోకి ఆహ్వానిస్తున్న నాయకులు

కళ్యాణదుర్గం: మండలంలోని బాల వెంకటాపురం గ్రామానికి చెందిన సుమారు 16 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో మంగళవారం చేరాయి. పార్టీ కార్యాలయంలో తిమ్మసముద్రం సర్పంచు సోమశేఖర్, జెడ్పీటీసీ బొమ్మన్న, కురుబ సంఘం తాలూకా అధ్యక్షుడు దొణస్వామి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. గ్రామానికి చెందిన కురుబ పెద్దన్న, రమాదేవి, ప్రదీప్, మానస, హరి, అమూల్య, రామాంజనయ్య, రేణుకమ్మ, రాము, రజని, మంజుళ, ఈశ్వరమ్మ, నాగమ్మ, పెద్దక్క, రఘు, వీనమ్మతోపాటు బ్రహ్మసముద్రం మండలం మామదూరు సోమరాజులు ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య సమక్షంలో పార్టీలో చేరారు. కళ్యాణదుర్గం మండలం కొండాపురం తండాకు చెందిన సుమారు ఏడు కుంటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. తండాకు చెందిన నాతే నాయక్, హనుమంతు నాయక్, గోపాల్ నాయక్ పార్టీలో చేరారు. పార్టీ నాయకులు తలారి సోమశేఖర్, ఆత్మకూరు మధు ఆధ్వర్యంలో వీరు వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు.

## రేపటి నుంచి శంకర జయంత్యుత్సవాలు

అనంతపురం కల్చరల్: నగరంలోని శృంగేరీ శారద శంకర మఠం వేదికగా ఈనెల 8 నుంచి 11వ తేదీ వరకూ జగద్గురు ఆదిశంకరాచార్య జయంత్సుత్సవాలు నిర్వహిస్తున్నట్లు మఠం ప్రతినిధి సత్యప్రసాద్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. 8న పంచలోహ విగ్రహాలకు మండల పూజలు, తర్వాత మూడురోజుల పాటూ గణపతి హోమం, పుణ్యాహవచనం, మండల పూజ అనుసంధాన హోమాలు జరుగుతాయని పేర్కొన్నారు.

## నడవలేని ఓటర్ల కోసం వీల్ చైర్లు

కూడేరు:ఆరోగ్య సమస్యలతో పోలింగ్ కేంద్రానికి నడవలేని ఓటర్ల సౌకర్యార్థం వీల్ చైర్లు ఏర్పాటు చేసినట్లు ఈఓఆర్డీ లక్ష్మీనరసమ్మ, ఎంపీడీఓ కార్యాలయ సూపరింటెండెంట్ నాగభూషణరెడ్డి మంగళవారం తెలిపారు. పంచాయతీ నిధులతో ఒక్కొక్కటి రూ.5 వేలుతో కొనుగోలు చేశామన్నారు.